**News Paper : Sakshi Telugu News Paper, Published Date: 16th December 2010**

E -News Paper Link :

http://epaper.sakshi.com/apnews/East_Godavari/16122010/details.aspx?id=713974&boxid=2558810T

Translation:

## Headline: Another two new programs at JNTUK

Sub headline: ( Yellow Box )

- 5 year Integrated Double Degree
- Formalities finished with Swedish University

Text:

*JNTUKakinada signed preliminary agreement with Blekinge Institute of Technology for starting two new five year integrated masters double degree programs within the department of computer science and Electronics and Communications Engineering at JNTU Kakinada . JNTUKakinada delegation had successful discussions with Ursula Hass, Vice-Chancellor, Conny Johansson, Dean and Lena Vogelius, Dy.Vice –Chancellor and others.*

*JNTU Kakinada informed to the media, that delegation headed by Ursula Hass, Vice – Chancellor, Blekinge Institute of Technology, Sweden will visit JNTU Kakinada in month of February 2011 to sign Memorandum of Cooperation agreement with Prof. Allam Appa Rao, Vice Chancellor, JNTU Kakinada.*

*JNTU Kakinada informed that they are extremely happy with Laboratory facilities at Blekinge Institute of Technology.*

### జేఎన్‌టీయూకేలో

# మరో రెండు కొత్త కోర్సులు

కాకినాడ, న్యూస్‌లైన్ : స్వీడన్‌లోని బ్లెకింగ్ యూనివర్సిటీతో ప్రాథమిక ఒప్పందం కుదరడంతో త్వరలో జేఎన్‌టీయూకేలో ఐదేళ్ల పీజీ డిగ్రీ కోర్సులు ప్రవేశపెడు తున్నారు. ఇప్పటికే డిజిటల్ సిగ్నల్ ప్రాసెసింగ్ ప్రోగ్రామ్‌లో జేఎన్‌టీయూకే విద్యార్థులు 17 మంది అక్కడ డబుల్ డిగ్రీ కోర్సు చదువుతున్న నేపథ్యంలో మరో రెండు కొత్త కోర్సులకు సూత్రప్రాయంగా అంగీకారం కుదిరినట్టు స్వీడన్ వెళ్లిన బృందం 'న్యూస్‌లైన్'కు తెలిపింది. ఈ బృందంలో వర్సిటీ రెక్టార్ కె.సత్యప్రసాద్, ఎంపవర్‌మెంట్ డైరెక్టరేట్ డైరెక్టర్ శాంతిప్రభ, కాకినాడ జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ ఉదయ్‌భాస్కర్, ఫారిన్ రిలేషన్స్ డైరెక్టరేట్ డైరెక్టర్ ఈవీ ప్రసాద్ ఉన్నారు. సత్యప్రసాద్ మాట్లాడుతూ స్వీడన్ విద్యార్థులు ఇంకా జేఎన్‌టీయూకేకు ఇంకా రాలేదని, జనవరిలో ఇక్కడి నుంచి రెండో బ్యాచ్‌గా సుమారు 15 మంది వెళ్లనున్నారని చెప్పారు. మన విద్యార్థులు స్వీడన్ వర్సిటీ ప్రతినిధుల ప్రశంసలు అందుకుంటున్నట్టు చెప్పారు. కంప్యూటర్



**జేఎన్‌టీయూకే బృందంతో బ్లెకింగ్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఉత్సులా తదితరులు**

- ఐదేళ్లకే డబుల్ డిగ్రీ
- స్వీడన్ వర్సిటీతో సూత్రప్రాయ అంగీకారం

సైన్స్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, ఈసీఈలో టెలికమ్యూనికేషన్స్ విభాగాలకు సంబంధించి డబుల్ డిగ్రీ కోర్సులను ప్రవేశపెట్టేందుకే తాము స్వీడన్‌లో పర్యటించినట్టు చెప్పారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక సాంకేతిక బృందం వచ్చే జనవరిలో ఇక్కడికి రానుండగా అక్కడి వైస్‌చాన్సలర్ ఉత్సులాహర్స్ జేఎన్‌టీయూకే వీసీ డాక్టర్ అల్లం అప్పారావుతో ఫిబ్రవరిలో ఒప్పందం కుదుర్చుకుంటారన్నారు. కొత్త కోర్సుల్లో మూడున్నర సంవత్సరాలు ఇక్కడ చదివితే సంవత్సరంన్నర స్వీడన్‌లో చదవాల్సి ఉంటుందన్నారు. రెండు డిగ్రీలకు 40 చొప్పున సీట్లు ఉంటాయన్నారు. అక్కడి వర్సిటీ డీన్ కోనీ, డిప్యూటీ వైస్ చాన్సలర్ రేనా తదితరులతో సహృద్భావ వాతావరణంలో చర్చలు జరగడంతో పాటు పలు లేబోరేటరీల సందర్శన తమకు ఉత్తేజాన్నిచ్చిందని ఉదయ్‌భాస్కర్ తెలిపారు. ఇక్కడ కూడా స్వీడన్ విద్యార్థులు వచ్చి చదువుకునే అనుకూల వాతావరణాన్ని ఆచరణలో పెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నామని వెల్లడించారు.

**Article 2. News Paper Name : Eenadu Language : Telugu**
**E – News Paper Link**
**Text :**
**Headline : AGREEMENT WITH BLEKINGE UNIVERSITY IS AHEAD !**
**Sub headline : Discussion successful..Sweden visit success**

# త్వరలో బ్లెకింగ్ వర్సిటీతో ఒప్పందం

## చర్చలు సఫలం.. స్వీడన్ పర్యటన విజయవంతం

**భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే:** స్వీడన్ దేశపు బ్లెకింగ్ వర్సిటీతో అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు జేఎన్‌టీయూ రెక్టార్ కె.సత్యప్రసాద్ తెలిపారు. ఈ నెల 7న స్వీడన్ వెళ్లిన జేఎన్‌టీయూ బృందం బుధవారం తిరిగి వచ్చింది. రెక్టార్ సత్యప్రసాద్ నేతృత్వంలో డైరెక్టర్లు ఇ.వి.ప్రసాద్, ఐ.శాంతిప్రభ, ప్రిన్సిపల్ కె.ఉదయభాస్కర్‌లు వెళ్లారు. గతంలో కాకినాడ జేఎన్‌టీయూలో చదువుకున్న 17 మంది విద్యార్థుల బృందంతో భేటీ అయ్యారు. అనంతరం బ్లెకింగ్ వర్సిటీ ఛాన్సలర్ ఉల్సాల్లా హార్స్, డిప్యూటీ వి.సి. రేనా కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ విభాగ నిపుణులతో భేటీ అయి వర్సిటీ విధి విధానాలను వారికి డైరెక్టర్లు వివరించారు. సిగ్నల్ ప్రోసెసింగ్ కోర్సులో డబుల్ డిగ్రీ ప్రోగ్రామ్ ఇప్పటికే పెట్టగా, నూతనంగా ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్ భాగస్వామ్యం ఉండేలా ఓ కొత్త పి.జి. కోర్సును ప్రవేశపెట్టేందుకు అక్కడి అధికారులతో చర్చించామని రెక్టార్ సత్యప్రసాద్ తెలిపారు. ఈ కోర్సును అభ్యసించే విద్యార్థులు మూడున్నరేళ్లు జేఎన్‌టీయూలోనూ, ఏడాదిన్నర స్వీడన్‌లో అభ్యసించేలా రూపకల్పన చేస్తున్నట్లు ఆయన వివరించారు. దీనివల్ల ఒక కోర్సుకు ఇండియన్ డిగ్రీ, ఒక విదేశీ డిగ్రీ కూడా వస్తుందన్నారు. గత ఏడాది స్వీడన్‌కు 17 మంది విద్యార్థులు వెళ్లగా, ఈ ఏడాది తొమ్మిది మంది వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని డైరెక్టర్ ఇ.వి.ప్రసాద్ తెలిపారు. అక్కడి ల్యాబ్‌లను పరిశీలించామని, అత్యాధునిక పరికరాలతో నిర్మించిన అవి ఎంతో అద్భుతంగా ఉన్నాయని డైరెక్టర్ ఐ.శాంతి ప్రభ తెలిపారు. ముఖ్యంగా సెమిలేషన్, రోబోటిక్స్ ల్యాబ్స్, వెబ్‌గేమ్ డిజైనింగ్ ఎంతో బాగున్నాయని చెప్పారు.



స్వీడన్‌లో చదువుతున్న జేఎన్‌టీయూ విద్యార్థులతో బృందం